# మధుర స్మృతి ★

★ ★

వి. యల్. గణపతిశాస్త్రి

★

అర్థరాత్రివేళ అకస్మాత్తుగా మెలుకువ వచ్చింది. పైనున్న 'రగ్గు' నొక మూలకినెట్టి, వదులుగా ఉన్న 'మఫ్లరుని' విప్పి మళ్ళీ గట్టిగా తలకుచుట్టుకున్నాను. అరుగుదిగి అవసిష్టాన్ని తీర్చుకుని, ఆవలింతతో ఆకాశాన్ని పరికించాను.

ఆనాడు అమావాస్యకావడం చేత, చీకటి భూతాన్ని తొలగించాలని తారలు తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్నాయి. కాని, భూతలాన్ని బీభత్సపరచే నల్లటి తెరమబ్బులు, నిరంకుశంగా, దిగంతాన్నాక్రమించుకోవడం చేత, మబ్బులకు చిక్కి చుక్కల వెలుతురు శూన్యమైంది. రాత్రంతా - రాకాసులబుర్లా, హోరున ధ్వనిచేసుకుంటూ వీచే వుత్తరపుగాలి శరీరాల్ని జలదరింపజేస్తూంది. మంచు తెరలు మహా దట్టంగా దిగుతున్నాయి. ఇరుకు కొంపవల్ల అరుగుమీదే బైటాయించేనాను, యీ—గాఢమైన చీకటి - దట్టంగాపడే మంచుతుంపరలు - భయంకరమైన నిశ్శబ్దం - వీటితోనే నిండిన - ఇలాంటి రాత్రులు, నాకు క్రొత్తగాదు. కాని—ఈ రాత్రి!—

నిద్రపట్టించుకోవాలని యెంతగానో ప్రయత్నించాను. ఆలోచనలలో అప్రయత్నంగా, ఆనాటి, మరుపురాని మధుర స్మృతి జ్ఞాపకానికి రావడంతోనే - ఏదో అవ్యక్తమైన ఆనందం, నాలో మునకలు వేసింది. తియ్యని మధుర భావాలన్నీ దొంతర దొంతర్లుగా — మెదడులో ప్రయాణాన్ని సాగించడం ప్రారంభించాయి.

ఆ రోజులలో అక్కడ నేను గడపినజీవితంలోని మధుర ఘట్టాలు—అన్నీ నా కళ్ళముందు, వయ్యారంగా, హంస నడకల్లా నడకను సాగించాయి. రామం చిలిపినవ్వు ఒక్కసారి నా గుండెల్లో తళుక్కుమంది.

లక్ష్మి, కాటికతో కూడిన, నల్లటి సోగకళ్ళతో మరీ అందంగా అనింది. వలపు మొలకలు కంటి రెప్పలచే క్రిందికి నొక్కివేయబడుతున్నా, హ్రస్వంగా నాపై ప్రసరిస్తూనే వున్నాయి. ఆ చూపులే నా హృదయాన్ని, చక్కిలిగింతలు పెట్టి, యేవేవో తీయటి, కోర్కెలతో నింపింది.

ఆ తీయని వెన్నెట్లో—యిసుకతిన్నెలమీద—ఆ సముద్రపు పిల్లగాలులు శరీరానికి తాకి, గిలిగింతలు పెడుతూంటే—ఏదో అర్థంకాని ఆవేదన. విద్యుచ్ఛక్తిలా నాలో ఒక్కసారిగా ప్రసరించింది.

దూరంగా గాలి వాలుకి వడిగా గమనాన్ని సాగిస్తున్న పడవకేసి చూస్తూకూర్చున్నాము. దురుసైన సముద్రపుగాలికి యిసుకరేణువులు చిన్నచిన్న తెరలుగా మాపైనుంచి ప్రయాణాన్ని సాగిస్తున్నాయి.

రామం "అపలేనేరయెంకి—యీ పడవయినురు—పాడలేనేరయెంకి పడవు లీ రేవులోన—" పాటసగంలోనే ఆపేశాడు. నల్లటి తెలిమబ్బులతో కూడుకున్న ఆకాశం, పోయిపోయి సముద్రాన్ని హత్తుకున్నట్టుగావుంది. నా హృదయంలోని మధుర భావతరంగాలు, అంచులకు తాకుతున్నట్టే, సముద్రంలోని అలలుకూడా, ఒకదాని వెంబడి ఒకటి ఆశతో ఆకాశమంత యెత్తునకు లేచి, తీరని కోర్కెతో నిరాశగా విరిగిపడిపోతూ ఒడ్డులను తాకుతున్నాయి. ఆశతో-ఆనందంతో-అంతలా వుప్పొంగుటకు - ఆ—చంద్రుడే కారణం కాబోలు!—

దూరానున్న మొక్కజొన్న చేనులోని పెన్నులన్నీ వెన్నెల్లో, తెల్లగా తురాయిల్లా మెరుస్తూంటే, మేమంతా కలసివేసిన రాజులు, రాణీల వేషాలు జ్ఞాపకానికి వచ్చాయి.

రామం మళ్లీ పాట ప్రారంభించాడు, "మొ

కక్కజొన్న తోటలో—మంచెకాడ కలుసుకో - మరువకు—" హుషారుగా చిటికేస్తూ పాటసాగిస్తున్నాడు. యిసుకలో ముగ్గులు పెడుతున్న లక్ష్మిని వుద్దేశిస్తూ, నేనే అడ్డంగా అన్నాను 'మంచెకాడ కలుసుకుంటె మనసు తీరుస్తావా మరి?' అని. రామం ముఖం త్రిప్పుకుని నోటినిండా నవ్వాడు. నా మాటలోని వ్యంగ్యాన్ని అర్థంచేసుకున్నదానిలా, నాకేసి చూస్తూ ఓ చిరునవ్వు విసిరింది. పున్నమనాటి వెన్నెల్లో; ఆ తెల్లని పలువరుస, గులాబీబుగ్గలమీది సొట్టతో — అప్సరసలా అనింది. ఆశాభ్రమలను రేకెత్తించింది

సంద్రపుగాలికి పెదవులురెండు, పుప్పగా తయారయ్యాయి. జేబులోని సిగరెట్ పేకట్టు, నా కాఫీ రంగు స్వెట్టరు వొత్తిడికి, నలిగిపోయింది. వెచ్చని సిగరెట్టును సరిచేస్తూ రామంకేసి చూస్తు నోట్లో పెట్టుకున్నా. రామానికి మరొకటివ్వబోయా, ప్రక్కనున్న వాళ్ళకక్కి తన గుట్టు తెలుస్తుందని కాబోలు 'అబ్బే! అలవాటులేదు బావా!' అన్నాడు రొంతో అమాయకుడిలా, 'మీ నాన్నతో లక్ష్మి చెపుతుందనా? ఫరవాలేదులే! మామయ్యతో నేనే చెపుతాలే — మీ అక్కమాటలన్నీ వట్టి అబద్ధాలని. కాల్చు." మీదికి విసిరాను. వింతగా గుడ్లు మెదిలిస్తు చూస్తున్న లక్ష్మితోటన్నాను. "హైస్కూలు గోడకెనుక పేకట్ల తరబడి కాల్చడం అలవాటుకాని, విడిగా ఒక్కటితో- మామయ్యతో చెప్పకేం?—"

నాకేసి రొరగా చూసిరిది, ఆ చూపులో పెళయేటిఝరిలోని మెత్తదనంవుంది.

తెల్లని సిగరెట్ పొగచారల్ని రాసుకుంటూ పడక సాగించాం యిసుకలో జరజరా గీసుకుంటూ నడిచాము. ప్రక్కనున్న చేలల్లోని పొట్టలు పగిలినవరి వెన్నులు, మమ్మల్నిచూసి విరగబాటుతో నవ్వుతున్నాయి, యింతవరకూ స్కూలో విచ్చల విడిగా సంచరించిన, ఉత్సాహం, వుబలాటం పూరు సమీపిస్తున్న కొద్దీ - ఆ వేదనగా, నిరాశగా, మారజొచ్చాయి. సముద్రపు హోరు సన్నగిల్లుతోన్నట్టే లక్ష్మిసాన్నిధ్యం కూడా సన్నగిల్లుతోందికదా అని, నాకే తెలియని బాధ నాలో ప్రవేశించింది.

అందుకే—తరువాత మూడేళ్ళకి వెళ్ళినప్పుడు కూడా, రైల్లో వున్నంతసేపూ—యివే ఆలోచనలు. పదేపదే సార్లు ఆ చిలిపికళ్ళు నన్ను గిచ్చినట్లయ్యేది.

మూడు వసంతాలు తిరువాత — తలుపుతీసి తళుక్కుమని లోనికిజారింది లక్ష్మి, రొంతలా మారిపోయింది!—అత్త కూరలు తరుగుతూ పలకరించింది.

బండివాడికి డబ్బులిచ్చి, సావిట్లో కూర్చుని, బూట్లు విప్పుకుంటున్నా,

'ఉత్తరం వ్రాయడానికే నా తీరికలేదు. అంతా చదువే కాబోలు!—' మునిముసినవ్వులతో ముందుగా కాళ్ళు కడుక్కుందుకు నీళ్ళిట్టింది. యీ చిలిపి మాటలకో యిన్నాళ్ళా నన్నూరించాయి.——

'ఒరే! రామం చాలా పొద్దెక్కిందిలేరా— వచ్చావ్రా!'...

'ఊ! వస్తేరానిద్దూ' నీ వన్నీ వట్టి అబద్ధాలే!'

ప్రక్కగదిలోంచి వచ్చిన మాటలు నన్ను పరవశుణ్ణిచేస్తాయి.


'రామం!—' నా పిలుపులో స్నేహం తొణికిసలాడింది.

'వస్తున్నా బావా!—'ఆ మాటల్లో రొంతో, ఆత్రుత, ఆశ్చర్యం వినయం, అన్నీ కలిసి వున్నాయి.

'ఇంకా నిద్రేనా!—'

'లేదుబావా!— ఏదో —పేపర్లో వచ్చినట్లు గుర్తుంది. కాని, నువ్వనుకోలేదు-ఎన్నాళ్ళకి—'

నేను పడక కుర్చీలో కూర్చుని, అత్త ప్రశ్నలకి సమాధానాలిస్తున్నాను. రామం 'సేము' 'బ్రష్' తీసుకుని నవ్వుతూ లోనికెళ్ళాడు. కాని- నేను కలలు కన్న నిండైన తెల్లని నవ్వుకోసం, నన్నుగిచ్చిన చిలిపి కళ్ళకోసం, నలుమూలలా



రైళ్ళను వ్యంగ్యంగా చిత్రించటంలో 'పంచ్' చిత్రకారుడు ఎమెట్ ప్రసిద్ధుడు. 1951 లో జరగబోయే లండన్ ఫెస్టివల్ సందర్భంలో ఇదే మోస్తరు రైలును నిర్మించదలుచుకున్నారు. ఈ చిత్రంలో ఉన్నది ఇంజన్ మట్టుకే.

---

వెతుకుతూనే యున్నాను. తలుపుచాటున నిల్చుని మా మాటలు వింటున్న... నా లక్ష్మి... నాకు అస్పష్టంగా అవుపిస్తోంది. లక్ష్మి మొహంనిండా ఆవరించుకునియున్న యెర్రటి సిగ్గుతెరల సమూహం... అక్రీగంటిచూపు... అన్నీ ఒక్కసారిగా నన్ను గతానికి లాక్కెళ్ళాయి నాతాళుణ్ణిచేశాయి. ఆనాటి... వన్నీ యెవరు దొంగిలించారు?... యిన్నాళ్లూ దూరానున్నప్పటికీ, యీవూరుని యిప్పటికీ మా షికార్లని తలుచుకునేటప్పటికి కలిగే ఆనందం, సంతోషం, యిప్పుడెందుకు పుట్టవు?...అదంతా దూరపుకొండల నునుపేనా? అక్కడ నన్ను ఆలోచనలతో నింపే ఆవేశాభూతం, యిప్పుడెందుకు నన్ను ఆవహించిడం లేదు?...అప్పటి బాధలో ఆనందం, మృధుత్వం-ఉత్సాహం వెల్లి విరిసేవి. యిప్పటి నా బాధలో ఆవే నిండుకున్నాయి. కారణం...? మా హృదయాలు మారాయా? .. కాదు, మరి...యీ మార్పుకు కారణం...?